ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ సిటీ, రూరల్, పిఠాపురం, పెద్దాపురం, ప్రత్తిపాడు, జగ్గంపేట, తుని నియోజకవర్గాలకు సంబంధించి కౌటింగ్ స్ట్రాంగ్‌రూమ్‌లకు పటిష్ట భద్రత కల్పించాలని కాకినాడ సిటీ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు ఆదేశించారు. ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్, స్ట్రాంగ్‌రూమ్‌లను ఏర్పాటు చేసిన జెఎన్‌టియుకె సివిల్‌బ్లాక్, లైబ్రరీ, మెకానికల్ విభాగం, ఆర్‌ఎంసీ ప్రాంతాలను ఇతర నియోజకవర్గ ఆర్‌ఒలతో కలిసి సందర్శించారు. ఆయా ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్లు, స్ట్రాంగ్‌రూమ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అక్కడ పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు అధికారులకు సూచనలు ఇచ్చారు. విధుల్లో ఉండే ఉద్యోగులు, సిబ్బందికి తగిన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు

- 19 అసెంబ్లీ, 2 ఎంపీ స్థానాలకు ప్రకటన
- పదేళ్ల విరామం తరువాత బరిలోకి కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు
- రాజమహేంద్రవరం ఎంపీ స్థానానికి గిడుకు రుద్రరాజు పోటీ

ఎంఎం.పల్లంరాజు
కాకినాడ, ఎంపీ అభ్యర్థి

గిడుగు రుద్రరాజు
రాజమండ్రి, ఎంపీ అభ్యర్థి

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పోటీ చేస్తున్న స్థానాలను పార్టీ అధిష్టానం మంగళవారం ప్రకటించింది. కాకినాడ పార్లమెంటు స్థానానికి కేంద్ర మాజీ మంత్రి ఎంఎం.పల్లం రాజు, రాజహేంద్రవరం ఎంపీ అభ్యర్థిగా గిడుగు రుద్రరాజు పేర్లు ఖరారు అయ్యాయి. అలాగే కాకినాడ, తూర్పుగోదావరి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో పోటీ చేస్తున్న అసెంబ్లీ స్థానాల అభ్యర్థుల పేర్లను కూడా ప్రకటించారు. తుని నుంచి గాలెం శ్రీనివాసరావు, ప్రత్తిపాడు నుంచి ఎన్‌వివి.సత్యనారాయణ, పిఠాపురం నుంచి మాదేపల్లి సత్యానందరావు, కాకినాడ రూరల్ స్థానం నుంచి పిల్లి సత్యలక్ష్మి, పెద్దాపురం తుమ్మల దొరబాబు, అనపర్తి డాక్టర్ యల్ల శ్రీనివాసరావు, కాకినాడ సిటీ చెక్క నూకరాజు, రామచంద్రాపురం కోట శ్రీనివాసరావు, ముమ్మిడివరం పాలెపు ధర్మారావు, అమలాపురం(ఎస్‌సి) అయితాబత్తుల సుభాషిణి, రాజోలు(ఎస్‌సి) సరళ ప్రసన్నకుమార్, కొత్తపేట నుంచి రౌతు ఈశ్వరరావు, మండపేట నుంచి కామన ప్రభాకర్రావు, రాజానగరం నుంచి ఎం.వెంకట శ్రీనివాస్, రాజమహేంద్రవరం సిటీ నుంచి బోడా లక్ష్మీవెంకటప్రసన్న, రాజమహేంద్రవరం రూరల్ స్థానం నుంచి బాలేపల్లి మురళీధర్, జగ్గంపేట నుంచి మారోతు వివి.గణేశ్వరరావు, కొవ్వూరు(ఎస్‌సి) అరిగెల అరుణకుమారి, నిడదవోలు నుంచి పెద్దిరెడ్డి సుబ్బారావు పేర్లను ప్రకటించారు.

మళ్లీ ఎన్నికల బరిలోకి పల్లం రాజు

కాకినాడ జిల్లాకు చెందిన కేంద్ర మాజీ మంత్రి ఎంఎం. పళ్ళంరాజు పదేళ్ల తర్వాత మళ్లీ ఎన్నికల బరిలోకి దిగారు. కాకినాడ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్టానం ఆయన్ని ఎంపిక చేసింది. సుదీర్ఘకాలంగా కాకినాడ పార్లమెంటు నియోజకవర్గంతో ఆయన కుటుంబానికి అవినాభావ సంబంధం ఉంది. ఆయన తాత, తండ్రి కూడా కాకినాడ పార్లమెంటు స్థానానికి ఎంపీలుగా ప్రాతినిధ్యం వహించారు. తాత పళ్లంరాజు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా, రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. తండ్రి సంజీవరావు ఇందిరా గాంధీ మంత్రివర్గంలో ఎలక్ట్రానిక్స్ మంత్రిగా సేవలందించారు. ఈయన మూడు సార్లు ఎంపీగా విజయం సాధించారు. రెండు సార్లు కేంద్రమంత్రిగా పని చేశారు. మన్మోహన్ సింగ్ కేబినెట్‌లో రక్షణ,మానవ వనరుల శాఖామంత్రిగా పని చేశారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో 2014, 2019 ఎన్నికల్లో ఆయన పోటీకి దూరంగా ఉన్నారు. పిసిసి అధ్యక్షులు షర్మిల, రాహుల్ సూచనల మేరకు ఆయన మళ్లీ పోటీకి దిగుతున్నారు.

పళ్లం రాజు తొలిసారిగా 1989 ఎన్నికల్లో కాకినాడ పార్లమెంటు స్థానానికి పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత 1991లో తోట సుబ్బారావు చేతిలో ఓటమి పాలయ్యారు. 1996, 98, 99 ఎన్నికల్లో కూడా ఆయనకు ఓటమి తప్పలేదు. 1999 ఎన్నికల్లో మాత్రం అసెంబ్లీకి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. 2004లోనూ, 2009 లోనూ వరుసగా విజయం సాధించారు. 2014లో మాత్రం కాంగ్రెస్ పరిస్థితి పూర్తిగా తారుమారు కావడంతో పళ్ళంరాజు ఆశలు గల్లంతయ్యాయి. 2019 ఎన్నికల్లో బరిలోకి దిగుదామని ఆశించినా పరిస్థితులు కలిసి రాలేదు. ఈ నేపథ్యంలోనే 2024 ఎన్నికల్లో ఆయన బరిలోకి దిగడంతో ఆసక్తికరంగా మారింది. ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రాజకీయంగా చర్చనీయాంశం కాబోతుంది. మెట్ట ప్రాంతంలో సొంత సామాజిక వర్గంలో ఈయనకు ఫాలోయింగ్ కూడా ఉంది. జిల్లా వ్యాప్తంగా బంధుత్వాలు కూడా ఉన్నాయి. అనుచరులు కూడా పెద్ద సంఖ్యలోనే నేటికీ ఉన్నారు. దీంతో ఆయన గెలుపే లక్ష్యంగా ప్రచారం జరుపనున్నారు.

అలాగే రాజమహేంద్రవరం నుంచి సీనియర్ నాయకులు గిడుకు రుద్రరాజు బరిలోకి దిగనున్నారు. కాంగ్రెస్‌లో ఆది నుంచి ఆయన పెద్ద నాయకునిగా ఉన్నారు. ఆయన కూడా ఈ ఎన్నికల్లో అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

ప్రచారంలో పవన్‌కళ్యాణ్

సర్వ మతాల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తా...

- జనసేన అధినేత పవన్ కళ్యాణ్
- పిఠాపురంలో చర్చి, కొత్తపల్లిలో బషీర్ బీబీ దర్గాల సందర్శన

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, పిఠాపురం, యు.కొత్తపల్లి

రాజకీయ పార్టీ అధినేతగా సర్వ మతాలు, సర్వ ధర్మాల పట్ల సమాన బాధ్యతతో వ్యవహరిస్తానని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. నాలుగో రోజు పర్యటనలో భాగంగా మంగళవారం పిఠాపురం పట్టణంలోని చారిత్రక ఆంధ్ర బాప్టిస్ట్ సెంటినరీ చర్చిని సందర్శించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ 'తనను తాను తగ్గించుకున్న వాడు హెచ్చింపబడతాడు' అన్న బైబిల్ సూక్తే తనకు దిక్సూచీ అన్నారు. పార్టీ కాకినాడ పార్లమెంటు అభ్యర్థి తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, క్రైస్తవ మత పెద్దలు ఎలీషా బాబు, తమోఫిలిన్, గువ్వల సాల్మన్ రాజు తదితరులు ఈ ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం యు.కొత్తపల్లి మండలం పొన్నాడలో బషీర్ బీబీ ఔలియా (బంగారు పాప) దర్గాను ఆయన సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా మూల స్థానం వద్ద ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మూల స్థానానికి చందనం పూసి, వస్త్రం సమర్పించారు. తరువాత మహిళలు, రైతులు, కార్మికులు, యువత, ఆటో డ్రైవర్లు తదితరులను కలిసి మాట్లాడారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు.

బషీర్‌బీబీ దర్గాలో...

అనుమతి లేక మహిళా సమావేశం వాయిదా

యు.కొత్తపల్లిలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాలులో మంగళవారం మధ్యాహ్నం తర్వాత పవన్ కళ్యాణ్ మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అనుమతులు లేవని అధికారులు తెలియజేయడంతో పవన్ కళ్యాణ్ వారితో పూర్తిస్థాయిలో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. ఎటువంటి రాజకీయ ప్రసంగాలు లేకుండానే ఆయన పది నిమిషాలు ఉండి వెనుతిరిగారు. 48 గంటలకు ముందే అనుమతి కోసం దరఖాస్తు చేసినా అధికారులు పర్మిషన్ ఇవ్వలేదని, ఎందుకో కారణం తెలియలేదన్నారు. 'నేను మీ ఇంట్లో మనిషిని అనుకోండి. మీ కుటుంబ సభ్యుడిలా పని చేస్తాను. పిఠాపురాన్ని నా స్వస్థలం చేసుకుంటాను. పిఠాపురం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ఈ నియోజకర్గంలోని ప్రతి సమస్య నా సమస్య అనుకొని పరిష్కరించే బాధ్యత తీసుకుంటాను' అని అన్నారు. ఎన్నికల కోడ్ దష్ట్వా అధికారులు చెప్పినట్లుగా వినక తప్పదని స్పష్టం చేశారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక కట్టమూరు పుంత రహదారిలోని కల్వరి మిరాకిల్ చర్చిలో మంగళవారం డాక్టర్ లంక పురుషోత్తమ దాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని బైబిల్ మిషన్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ జిఆర్.ఇమ్మానియేల్ రాజ్ కుమారుడు జి.జాన్ మోసెస్‌దాస్ ప్రార్థనలు చేసి ప్రారంభించారు. డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిబిఐ.సుకుమార్, కె.రాజారావు, డాక్టర్ డిఎస్‌పి.రావు, బిఎస్.శేఖర్, జె.విల్సన్, కె.జిమ్స్, చందు స్టీఫెన్, కె.విజయ్‌కుమార్ తదితరులు వైద్య శిబిరంలో సేవలందించారు.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న జాన్ మోజెస్

ములగపూడి సర్పంచ్ చెక్ పవర్ రద్దు

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ములగపూడి సర్పంచ్ తమరాల సత్యనారాయణ చెక్ పవర్‌ను హైకోర్టు ఆదేశాల మేరకు డిపిఒ కె.భారతి సౌజన్య రద్దు చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. వివరాల్లోకి వెళ్తే..2023 సంవత్సరంలో 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి రౌతులపూడి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ తాతారావు, అశోక్‌లు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి రూ.10.72 లక్షలను సకాలంలో చెల్లించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు తక్షణమే కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. అయినా స్పందించకపోవడంతో కోర్టు ఆదేశాలను పట్టించుకోకపోవడంతో కోర్టు ధిక్కారంగా భావించిన హైకోర్టు సర్పంచ్ చెక్ పవర్‌ను రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో డిపిఒ భారతి సౌజన్య సర్పంచ్ సత్యనారాయణ చెక్ పవర్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. చెక్ పవర్ బాధ్యతలను డివిజనల్ పంచాయతీ అధికారికి అప్పగించారు.

పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న స్థానిక ప్రజలు

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి టేకుమూడి ఈశ్వరరావు, విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు కోరారు. మంగళవారం మండలంలోని సుంకర పాలెం పంచాయతీ కార్యదర్శి జ్యోతిసుధకు వారు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుంకరపాలెం పంచా యతీ లోని పితానివారిపేట, ఆంజనేయస్వామి విగ్రహం ప్రాంతం నుంచి బైపాస్ జంక్షన్ వరకు ఉన్న తాగునీటి మెయిన్ లైన్ ద్వారా పూర్తి స్థాయిలో నీరు అందడం లేదన్నారు. గత ఆరు నెలలుగా తాగునీరు రాకపోవడంతో ప్రజలు నానా ఇక్కట్లకు గురవుతున్నామన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో మండల పూలే చైతన్య వేదిక అధ్యక్షులు చీకట్ల నాగేశ్వరరావు, ఎంఆర్‌పిఎస్ నాయకులు తాతపూడి నాగేశ్వరరావు, స్థానిక నాయకులు గుత్తుల నాగేశ్వరరావు, గుబ్బల సుబ్బారావు, మహిళలు పాల్గొన్నారు.

7 నుంచి నూకాలమ్మ జాతర

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కాండ్రకోట గ్రామంలో ఈనెల 7 నుంచి మే 21 వరకూ నూకాలమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు ఆర్‌డిఒ కార్యాలయ ఎఒ సుబ్రహ్మణ్యం తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఆలయ కార్య నిర్వహణాధికారి టివి.సూర్యనారాయణ అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 రోజులపాటు జరిగే ఈ జాతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున యాత్రికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కొరకు ఆది, మంగళ, గురువారాల్లో ప్రత్యేక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తుని టిడిపిలో గ్రూపుల పోరు

- ప్రచారానికి దూరంగా కృష్ణుడు
- పలువురు టిడిపికి రాజీనామాలు

ప్రజాశక్తి - కోటనందూరు

తుని నియోజకవర్గంలో టిడిపిలో గ్రూపుల పోరు కొనసాగుతూనే ఉంది. అభ్యర్థి ప్రకటన సమయంలో మాజీ మంత్రి యనమల రామకృష్ణుడుకీ, ఆయన సోదరుడు యనమల కృష్ణుడు మధ్య వర్గ విభే దాలు తారా స్థాయికి చేరాయి. గత రెండు ఎన్నికల్లో యనమల కృష్ణుడు పోటీ చేసినా ఓటమి తప్పలేదు. ఈ దఫా ఎన్నికల్లో తన పెద్ద కుమార్తె యనమల దివ్యను నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా నియమిం చడంతో అలకబూనిన యనమల కృష్ణుడు అన్నపై తిరుగు బావుటాను ఎగురవేశారు. అన్నదమ్ముల మధ్య వచ్చిన విబేధాలను సర్దుబాటు చేసేందుకు టిడిపి అధిష్టానం ప్రయత్నించింది. వివిధ దశల్లో చేసిన చర్చలతో ఇద్దరి మధ్య సయోధ్య కుదిరింది. ఈ నేపథ్యంలోనే టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థిగా యనమల దివ్యను టిడిపి అధిష్టానం ప్రకటించింది. టిడిపికి నియోజకవర్గంలో గత వైభవాన్ని తీసుకొచ్చేందుకు తన పెద్ద కుమార్తె యనమల దివ్యను గెలిపించేందుకు యనమల రామకృష్ణుడు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. గత కొంతకాలంగా పార్టీకి దూరమైన వారిని గుర్తించి తిరిగి పార్టీలోకి ఆహ్వానించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కోటనందూరు, తుని, తొండంగి మండలాలకు చెందిన వైసిపికి చెందిన పలువురు నాయకులను టిడిపిలో చేర్చుకున్నారు. మరింతమందిని పార్టీలోకి తెచ్చేందుకు యనమల రామకృష్ణుడు ప్రత్యేక దృష్టి సారించారు. వైసిపి నుంచి టిడిపిలోకి వచ్చిన వారికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనే భావనతో కొందరు నాయకులు కినుక వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే యనమల కృష్ణుడు, పోలనాటి శేషగిరి గత కొన్ని రోజులుగా ఎన్నికల ప్రచారానికి దూరం అయ్యారు. అలాగే తుని పట్టణ టిడిపి సీనియర్ నాయకులు, ఎస్‌సి సెల్ అధ్యక్షులు దిబ్బ శ్రీను, బిసి సెల్ సెక్రెటరీ సిల్పర్శెట్టి జగన్మోహన్ టిడిపికి రాజీనామాలు చేసి వైసిపిలో చేరిపోయారు. అలాగే టిడిపి కోటనందూరు మండల కార్యదర్శి లెక్కల భాస్కర్ సైతం టిడిపికి రాజీనామా చేశారు. ఈ పరిణామాలతో టిడిపిలో గ్రూపుల పోరు కొనసాగుతుందనే భావన శ్రేణుల్లో వ్యక్తం అవుతుంది. ఇంత జరుగుతున్నా యనమల కృష్ణుడు గ్రూపు మౌనంగా ఉండిపోవడం వంటి పరిణామాలు రానున్న రోజుల్లో ఎటువైపు దారితీస్తాయో అన్న సందిగ్ధతి వ్యక్తం అవుతోంది.

ప్రత్తిపాడు కాంగ్రెస్ అభ్యర్థిగా నీరుకొండ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రతిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఏలేశ్వరం మండలానికి చెందిన నీరుకొండ సత్యనారాయణను పోటీ చేయనున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మంగళవారం ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. ప్రస్తుతం సత్యనారాయణ భార్య రామకుమారి ఏలేశ్వరం జడ్‌పిటిసి ఉన్నారు. సత్యనారాయణ గతంలో ఎర్రవరం మేజర్ పంచాయతీ సర్పంచ్ గాను, జిల్లా సర్పంచుల సమైక్య ఉపాధ్యా క్షుని గాను, మండల సర్పంచుల సమైక్య అధ్యక్షునిగాను, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగాను పని చేశారు.

విద్యార్థులను అభినందిస్తున్న విద్యాశాఖ అధికారి అబ్బాయి

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పలు ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి బి.అబ్బాయి అభినందనలు తెలిపారు. మండలంలోని సి.రాయవరం ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థి బాలిబోయిన శ్రీనివాస్ నవోదయ ప్రవేశ పరీక్షలోనూ, బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన ఎం.పూర్ణసత్య గంగాభవాని, యు.లక్ష్మీదుర్గ, డి.సంధ్యారాణి లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 కారు వరలక్ష్మి, హెచ్‌ఎం ఎం.సీతమ్మ, యుటిఎఫ్ నాయకులు తూమురౌతు శ్రీనివాసరావు, ఎర్ర లక్ష్మణరావు, కె.రవి, కె.సత్యవతి, ఎన్.మల్లేశ్వరి, కె.లక్ష్మి అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని ఆనూరు విద్యుత్తు సబ్ స్టేషన్‌లో అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనుల కారణంగా బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కల్గుతుందని ట్రాన్స్‌కో ఇఇ ఎవిఎన్‌డిఎస్.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల ఆనూరు 33/11 కెవి పరిధిలోని ఆనూరు, కొండపల్లి, వాలు తిమ్మాపురం తదితర గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు. దీనిని ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



కేక్‌ను కట్ చేస్తున్న పాఠశాల హెచ్‌ఎం శివజ్యోతి

ఆటిజంపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - పెద్దాపురం, ఏలేశ్వరం

ప్రపంచ ఆటిజం దినోత్సవం సందర్భంగా స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణలోని భవిత పాఠశాలలో పాఠశాల హెచ్‌ఎం ఎంఎల్. శివజ్యోతి అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా హెచ్‌ఎం శివజ్యోతి మాట్లాడుతూ ఆటిజం అనేది జన్యుపరంగా తల్లి గర్భస్థ సమయంలో ఉన్నప్పుడు సమస్యలు రావడం వల్ల, నెలలు నిండకుండా పిల్లలు పుట్టినప్పుడు ఆటిజం వచ్చే అవకాశం ఉందన్నారు. గర్భస్థ సమయంలో ఇన్ఫెక్షన్లు రావడం వల్ల, సరైన పోషకాహారం తీసుకోకపోవడం వల్ల పుట్టే పిల్లలకు ఆటిజం వంటి లక్షణాలు వచ్చే అవకాశం ఉందన్నారు. శిశువు కదలికలకు సంబంధించి ఏదైనా అనుమానిత లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరెడ్డి, బి.ఆనందరావు, బాలల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే ఏళేశ్వరంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక భవిత పాఠశాల ఉపాధ్యాయిని వాణి పద్మజ మాట్లాడారు. మారుతున్న ఆహారపు అలవాట్లు, విటమిన్ల లోపం, మేనరికం, తల్లిదండ్రుల ఇతర అలవాట్లు వలన పిల్లల్లో రోజురోజుకీ పెరుగుతున్న ఆటిజంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. యువత ఆటిజంపై అవగాహన పెంపొందించుకుని ప్రతి ఒక్కరికి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భవిత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



మరో శవం డోర్ డెలివరీ

జోరుగా ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో ఎన్నికల ప్రచారం జోరందుకుంటుంది. వైసిపి, టిడిపి, జనసేన పార్టీల అభ్యర్థులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. అధికారపక్షంపై విపక్షలు, విపక్షాలపై అధికారపక్షం మాటల దాడిని తీవ్రతరం చేస్తున్నాయి. **కాకినాడ** నగరంలోని 6వ డివిజన్‌లో రెల్లిపేట, రేచర్లపేట, రాజీవ్‌గృహకల్ప, రైతుబజార్ వెనుక ఉన్న ప్రాంతాల్లో సిటి ఎంఎల్‌ఎ, వైసిపి అర్బన్ నియోజకవర్గ అభ్యర్థి ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంటివద్దకే పింఛన్ పంపిణీ చేసే విధానాన్ని చంద్రబాబు అడ్డుకున్నారని అన్నారు. చంద్రబాబు చర్యతో పేదలు కంటతడి పెట్టుకుంటున్నారని విమర్శంచారు. వైసిపి నుంచి టిడిపిలో భారీగా వలసలు వచ్చేస్తున్న టిడిపి అభ్యర్థి వనమాడి కొండబాబు గ్రాఫిక్స్‌ను చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జార్జి, వినోద్, సారథి, గాంధీ, అంజి, మాధవ కుమార్, సుధాకర్, రామకృష్ణ పాల్గొన్నారు. అలాగే ఎంఎల్‌ఎ ద్వారంపూడి సతీమణి ద్వారంపూడి మహాలక్ష్మి 39వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ పర్యటనలో ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైసిపి నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఎఎంసీ ఛైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి పాల్గొన్నారు. **సామర్లకోట** వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ కర్రి కోటారితోపాటు పలువురు వైసిపిలో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్ స్వయంభారపు వీరభద్రరావు, పెండ్యాల ఆబ్బు ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మ ణులు దొరబాబుకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దవులూరి సుబ్బారావు, పాగా సురేష్ కుమార్, ఆవాల లక్ష్మీనారాయణ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మన్యం చంద్రరావు, మర్రి శేషారావు పాల్గొన్నారు. **రౌతులపూడి** మండలంలోని పైడిపాల గ్రామంలో టిడిపి నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సత్యప్రభ పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఎన్నికల మినీ మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిని గెలిపించి రాష్ట్రంలో సిఎంగా చంద్రబాబును చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంటిమల్ల రాజ్యలక్ష్మి, మాజీ ఎంపిపి భాస్కర్‌బాబు, బిజెపి నాయకులు ఉమ్మడి వెంకట్రావు, ఎంపిటిసి సభ్యులు సోమరౌతు రవి, స్థానిక నాయకులు గోల్లు పెద్దదివానం, ఈగల సత్తిబాబు పాల్గొన్నారు. **తాళ్లరేవు** ఇటీవల జనసేన పార్టీకి రాజీనామా చేసి వైసిపిలో చేరిన పితాని బాలకృష్ణను మండలంలోని జి.వేమవరం గ్రామానికి చెందిన పలువురు వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాలకృష్ణను వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వై.అప్పారావు, మట్ట లింగమూర్తి, దెయ్యాల సత్యనారాయణ, శ్రీపాదం శ్రీనివాస్, గండి రామాంజనేయులు పాల్గొన్నారు.

రౌతులపూడిలో ప్రచారం చేస్తున్న టిడిపి అభ్యర్థి వరుపుల సత్యప్రభ

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

ప్రజాశక్తి - కరప

మండలంలోని పెద్దకొత్తూరు గ్రామ శివారు జనకరాణ రైస్ మిల్లు ఎదురుగా మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం రామచంద్రపురం మండలం ఓదూరు గ్రామానికి చెందిన బుంగా తనిష్ మాధవన్ (15) మోటారు సైకిల్‌పై తన స్నేహితుడును కలవడానికి వేములవాడకు బయలుదేరాడు. పెదకొత్తూరు గ్రామ శివారు గల జనకరాణ రైస్ మిల్లు వద్ద కాకినాడ నుంచి రామచంద్రపురం వైపు వెళ్తున్న ఆర్‌టిసి బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108లో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆ బాలుడు మృతి చెందినట్లు ఎస్‌ఐ టి.రామకృష్ణ వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - యు .కొత్తపల్లి

మండలంలోని ఎండపల్లి గ్రామానికి చెందిన కరణం సత్తిబాబు(50)రోడ్డు ప్రమాదంలో మంగళవారం రాత్రి మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు..వాకతిప్ప నుంచి సైకిల్ పై వస్తుండగా ఉప్పాడ నుంచి వచ్చే లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సత్తిబాబుకి తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు కొత్తపల్లి ఆసుపత్రికి తీసుకెళ్లె క్రమంలో మార్గ మధ్యలో మృతి చెందాడు. కొత్తపల్లి ఎస్‌ఐ స్వామి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మూలస్థానం వద్ద రోడ్డు ప్రమాదం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మూలస్థాన అగ్రహారం 216ఎ జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైనట్లు హైవే పెట్రోలింగ్ అధికారులు తెలిపారు. స్థానికుల వివరాలు ప్రకారం రాజమహేంద్రవరం వైపు నుండి రావులపాలెం వైపు ఇటుక లోడుతో వెళుతున్న ట్రాక్టర్ ను అదే మార్గంలో వెళుతున్న టిప్పర్ లారీ ఢీకొంది. దీంతో ట్రాక్టర్ పై కూర్చున్న మూలస్థాన అగ్రహారానికి చెందిన ఎం.రామకష్ణకు తీవ్ర గాయాలైనట్లు వారు తెలిపారు. అలాగే మొదటిగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొని, తర్వాత ట్రాక్టర్‌ను ఢీకొన్నట్టు, ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి ప్రమాదం నుంచి బయటపడినట్లు తెలిపారు. ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని హైవేపై ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా భారీ క్రేన్‌తో వాహనాలను పక్కకు తొలగించారు. తీవ్ర గాయాలైన రామకృష్ణను రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై ఎస్ఐ దర్యాప్తు చేస్తున్నారు.

మోటార్ సైకిల్ చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అంగర పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్ సైకిల్ చోరీ కేసులో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు అంగర ఎస్ఐ అందే పరదేశి తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాలు ప్రకారం అంగర గ్రామానికి చెందిన మోటిపల్లి సురేంద్ర, కోరుమిల్లి గ్రామానికి చెందిన సుంకర నరేష్ మోటార్ సైకిల్‌ను చోరీ చేశారు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు వారి వద్ద నుంచి సోమవారం మోటార్ సైకిల్‌ను స్వాధీనపరుచుకున్నామన్నారు. నిందితులను ఆలమూరు జెఎఫ్‌సిఎం కోర్టుకు తరలించగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

వరకట్నం కేసులో ఐదుగురికి జైలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వరకట్నం కేసులో ఐదుగురికి జైలు, జరిమానాను విధిస్తూ న్యాయమూర్తి తీర్పు నిచ్చారని ఎస్‌పి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. శ్రీకాకుళానికి చెంది శ్రీదంతా లక్ష్మీలావణ్య, రాజమహేంద్రవరానికి చెందిన కానిస్టేబుల్ గుజ్జల రవికి ఇచ్చి 2019 ఫిబ్రవరి 10న వివాహం చేశారు. రాజమహేంద్రవరంలోని రైల్వే క్వార్టర్స్‌లో కాపురం పెట్టారు. కొంత కాలం వీరి కాపురం సజావుగానే సాగింది. తరువాత నుంచి అధిక కట్నం కోసం లావణ్యను భర్త రవి, మామగారు రాములు, అత్త రమణమ్మ, ఆడపడుచులు బొమ్మిడి సుందరమ్మ, తుంగాన జయలక్ష్మి వేధింపులకు దిగారు. దీంతో 2021సెప్టెంబర్ 11న లావణ్య ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీనిపై లావణ్య తండ్రి శ్రిదంతా నరసింహమూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అప్పటి టూ టౌన్ సిఐ ఎ.వెంకటేశ్వరరావు కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో గుజ్జల రవికి ఏడేళ్ల జైలు, రూ.10వేల జరిమానా, మిగిలిన వారికి మూడేళ్ల జైలు, రూ.వేయి చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు నిచ్చారు. ఈ కేసులో ముద్దాయిలకు శిక్ష పడేలా కృషి చేసిన డిఎస్‌పి అంబికాప్రసాద్, టుటౌన్ సిఐ వి.శ్రీనివాసరావు, పిపి ఎం.ఎ.భాషా, కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ సిహెచ్.శ్రీనివాస్‌రావులను ఎస్‌పి అభినందించారు.

సారా కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - గోపాలపురం

సారా బట్టీలపై దాడులు నిర్వహించి బెల్లపు ఊట, సారాను ధ్వంసం చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ కె.సతీష్‌కుమార్ తెలిపారు. ఎస్‌పి పి.జగదీష్ ఆదేశాల మేరకు కొవ్వూరు డిఎస్‌పి కెసిహెచ్ రామారావు పర్యవేక్షణలో దేవరపల్లి సిఐ బాలసురేష్, ఎస్ఐ కెసతీష్‌కుమార్, సిబ్బందితో గోపాలపురం శివారు వడ్లవాని చెరువు వద్ద గల మెట్టపై సారా బట్టీపై దాడులు నిర్వహించారు. బుచ్చిపాలెం గ్రామానికి చెందిన బొమ్మిన లక్ష్మణరావు, స్వాతి భానుప్రసాద్‌లను అరెస్టు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో 120 లీటర్ల సారాను సీజ్ చేసి, 5వేల లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు. సారా తయారీకి ఉపయోగించే గ్యాస్ సిలిండర్లు, డ్రమ్ములు సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

ప్రజాశక్తి - కిర్లంపూడి

కిర్లంపూడి పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు అయింది. మండలంలోని ముక్కొల్లు గ్రామానికి చెందిన తంగెళ్ల వీరన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జబీర్ తెలిపారు. తన కుమారుడైన తంగెళ్ల వీర వెంకటరమణ(25) గత నెల 16వ తేదీ నుంచి కన్పించడం లేదని స్టేషన్లో ఆ యువకుడు తండ్రి వీరన్న ఫిర్యాదు చేశారు. తన కుమారుడికి పెళ్లి సంబంధం చూశామని, వివాహానికి అంగీకరించాడని, కొద్ది రోజుల తరువాత పెళ్ల సంబంధం ఇష్టం లేదని చెప్పడంతో మందలించినట్లు తెలిపారు. దీంతో మనస్థాపానికి గురియైన ఆ యువకుడు ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

యానాం వార్తలు

కాంగ్రెస్ పార్టీ నేతలకు స్వాగతం పలుకుతున్న స్థానిక నాయకులు

కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి లోక్ సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిటింగ్ ఎంపీ వి.వైధిలింగంతోపాటు మాజీ ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు మల్లాడి సత్తిబాబు, దినేష్, కాటంశెట్టి రామూర్తి, గుత్తుల రామారావు, దున్నా చక్రవర్తి, లంక బంగారం, బీరాస్వామి, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా స్థానిక అంబేద్కర్ సర్కిల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యానాంలో మసీదులను సందర్శించి ముస్లిం పెద్దలను కలిశారు. అనంతరం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం

బ్యాలెట్ ఓటింగ్‌లో ఎన్నికల అధికారులు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి లోక్‌సభ స్థానం ఎన్నికలకు సంబంధించి యానాంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ మంగళవారం ప్రారంభం అయింది. యానాం నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్.మునిస్వామి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వికలాంగులు, 85 సంవత్సరాలు వయస్సు పైబడిన ఓటర్లకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను నిర్వహించారు. ఇంటి వద్ద ఓటు హక్కును వినియోగించుకోవడానికి 302 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో తొలి రోజున 69 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిబ్బంది ఆయా ఓటర్ల ఇంటికి వెళ్లి ఓట్లు వేయించారు. ఈ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను ఈనెల ఆరవ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది.

ఇంటి వద్దే పింఛన్లు అందించాలి

ప్రజాశక్తి - సామర్లకోట, పెద్దాపురం, తాళ్లరేవు

ఎన్నికల కోడ్ నేపథ్యంలో పెన్షన్ దారులు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఇంటి వద్దకే తీసుకెళ్లి అందించాలని టిడిపి, జనసేన నాయకులు కోరారు. మంగళవారం సామర్లకోట మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, సామర్లకోట ఎంపిడిఒ శ్యామ్‌సుందర్‌లను వారు కలిసి వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ, మండల అధ్యక్షులు అడబాల కుమారస్వామి, తోటకూర శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ నెల పెన్షన్‌దారులకు చెల్లించాల్సిన నగదును తమకు అనుకూలమైన కాంట్రాక్టర్లకు మళ్లించడం వల్లే ఈ ఇబ్బంది తలెత్తిందని, అయితే ప్రతిపక్షాలపై బురద చల్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను పక్కదారి పట్టిస్తుందని అన్నారు. వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా పెట్టాలని ఎన్నికల కమిషన్ అప్పటికే ఆదేశాలు ఇచ్చిందని, అటువంటి సమయంలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన సిఎం జగన్ ఎందుకు మౌనంగా ఉండిపోయారని నిలదీశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పెన్షన్‌దారులు ఇబ్బందులు పడుతున్నారని, కావున అధికారులు తక్షణమే పెన్షన్‌దారుల ఇంటికే నగదును అందించేలా ఏర్పాట్లు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బడుగు శ్రీకాంత్, కంటే బాబు, బలుసు వాసు, గొల్తి సత్యనారాయణ పాల్గొన్నారు. **పెద్దాపురం** పెన్షన్‌దారులకు ఇంటి వద్దే పింఛన్ సొమ్మును అందించాలని టిడిపి నాయకులు మున్సిపల్ కమిషనర్ కె.వి.పద్మావతి, ఎంపిడిఒ జి.ఉషా రాణిలను కోరారు. ఈ మేరకు టిడిపి నాయకులు రంది సత్యనారాయణ, తూతిక రాజు, కొత్తెం కొండబాబు తదితరులు అధికారులకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పింఛన్ల పంపిణిపై ప్రభుత్వం కేవలం రాజకీయ లబ్ది కోసమే దురుద్దేశపూర్వకంగా వ్యవహరిస్తుందన్నారు. **కరప** టిడిపి రూరల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, కో కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ఎంపిడిఒను కలిసి వినతిపత్రం అందించారు. పెన్షన్‌దారులకు ఇంటి వద్దే పింఛన్ సొమ్మును అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవు వెంకన్న, కొజు నెహ్రూ, కర్రి శ్రీను, ఎజ్జల బాజీ, పాల్గొన్నారు. **తాళ్లరేవు** పెన్షన్‌దారులకు ఇంటి వద్దే పింఛన్ సొమ్మును అందించాలని ఎంపిడిఒ కె.ప్రభాకరరావును టిడిపి నాయకులు కోరారు. ఈ మేరకు టిడిపి నాయకులు ఆయనకు వినతిపత్రం అందించారు. వాలంటీర్ల సాకుతో పెన్షన్ల పంపిణీని ప్రభుత్వం నిలిపివేయడం సరికాదన్నారు. తక్షణమే సచివాలయ, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటి వద్దకే పింఛన్ సొమ్మును అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ధూళిపూడి బాబీ, టి.లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ, ఉంగరాల వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

సామర్లకోటలో అధికారులకు వినతిపత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

పింఛను కోసం వెళ్తూ వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ తూరంగిలో విషాదం చోటుచేసుకుంది. పింఛను కోసం వెళ్తూ గ్రామానికి చెందిన కుక్కల వెంకట్రావు(70) గుండెపోటుకు గురై మృతి చెందాడు. అందరితో బాటు ప్రతి నెలా ఒకటో తేదీన వెంకట్రావు పింఛను అందుకుంటున్నాడు. ఈ నెల రెండు రోజులైనా పింఛను అందలేదు. ఎప్పుడు ఇస్తారనే సమాచారం తెలుసుకునేందుకు స్థానికంగా ఉన్న సచివాలయానికి బయలుదేరి వెళ్లాడు. మార్గం మధ్యలో గుండె పోటుకు గురై అక్కడికక్కడే కుప్పకూలాడు. కూలి పని చేసుకునే వెంకట్రావుకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

రాజకీయం తగదు : ఎంఎల్‌ఎ కురసాల

వాలంటీర్ల ద్వారా పెన్షన్ల పంపిణీ విధానాన్ని ఆపుచేయించిన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు నీచ రాజకీయాలు చేస్తున్నారని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తూరంగిలోని మీసాల చిన్నయ్యపేటలో నివాసముంటున్న వెంకట్రావు మృతదేహాన్ని ఆయన సందర్శించి నివాళులు అర్పించారు. సిఎం మృతిని కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని తెలిపారు.

కలెక్టర్‌ను సత్కరించిన ఇఒ

కలెక్టర్‌ను కలిసిన రామచంద్రమోహన్

ప్రజాశక్తి - అన్నవరం

జిల్లా కలెక్టర్ జె.నివాస్‌ను అన్నవరం సత్యనారాయణ స్వామి దేవాలయ ఇఒ కె.రామచంద్రమోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అన్నవరం దేవస్థానం వేద పండితులు కలెక్టర్‌ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు ఇఒ అన్నవరం సత్యనారాయణ స్వామి జ్ఞాపిక, ప్రసాదాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిఇ బిఎస్.రాంబాబు, పిఆర్‌ఒ డివి ఎస్.కృష్ణారావు, ఇఒ సిసి.రాజు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షా ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి ఈ ఏడాది జనవరి 20 న జరిగిన ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. మంగళవారం నవోదయ ప్రిన్సిపల్ ఆర్.కమలం ఓ ప్రకటనలో ఫలితాలను వెల్లడించారు. ఆరో తరగతి ప్రవేశ పరీక్షకు 8,506 మంది విద్యార్థులు హాజరు కాగా వీరిలో 80 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపిక కాబడిన విద్యార్థులకు ప్రవేశం కొరకు పూర్తి వివరాలతో అడ్మిషన్ ఫారాలను నవోదయ విద్యాలయానికి వచ్చి తీసుకోవాలని సూచించారు.

సంకీర్ణ ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి

ప్రజాశక్తి - గండేపల్లి, పెద్దాపురం

రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి సంకీర్ణ ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని టిడిపి జగ్గంపేట నియోజకవర్గ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ అన్నారు. మంగళవారం గండేపల్లి గ్రామం లో చైతన్య రథంపై ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలో ఆయనకు మహిళలు, యువకులు ఘనం గా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాల నలో అభివృద్ధి శూన్యమని, రాష్ట్రం 25 ఏళ్ల వెనక్కు పోయిందని అన్నారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు సిఎంగా నవ్యాంధ్రప్రదేశ్‌ను ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతున్న సమయంలో 2019లో జరిగిన ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ అంటూ మాయమాటలు, బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ తన అవినీతి, అసమర్ధపాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని దుయ్యబట్టారు. వైసిపి ఐదేళ్ల పాలనలో యువతకు ఉపాధి కరువయ్యిందని, విచ్చలవిడిగా వైసిపి నాయకులు చేస్తున్న గంజాయి వ్యాపారంలో యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. శాంతి, భద్రతలు పూర్తిగా క్షీణించడంతో మహిళలు ప్రతినిత్యం ఏదో ఒక ప్రాంతంలో అత్యాచారాలకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్రం అప్పులమయం అయిందని, మాఫియా ముఠాలకు అడ్డాగా మార్చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రానికి పూర్వవైభవం కోసం టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వాన్ని తీసుకురావాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి,జనసే, బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, పోతుల మోహనరావు, పరిమి బాబు, కోర్పు సాయి తేజ, కుంచె రాజా,జాస్తి వసంత్, కందుల చిట్టిబాబు, సుంకవిల్లి రాజు పాల్గొన్నారు. **కరప** మండలంలోని సిరిపురంలో టిడిపి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి టిడిపి, జనసేన కూటమి అభ్యర్థులైన పంతం నానాజీ, తంగెళ్ల ఉదయ శ్రీనివాస్‌కు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కటకంశెట్టి ప్రభాకర్, వాసిరెడ్డి ఏసుదాసు, కార్యకర్తలు పాల్గొన్నారు. **పెద్దాపురం** పట్టణ పరిధిలోని వడ్డెర సామాజికవర్గానికి చెందిన పలువురు టిడిపిలో చేరారు. మంగళవారం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి పెద్దా పురం నియోజకవర్గ అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప పాల్గొ న్నారు. పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష, కార్య దర్శులు రంది సత్యనారాయణ, తూతిక రాజు పాల్గొన్నారు.

గండేపల్లిలో జ్యోతుల నెహ్రూకు హారతి పడుతున్న వృద్ధురాలు

ఎన్నికలపై అవగాహన పెంచుకోవాలి

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

ప్రజాశక్తి - పెద్దాపురం

2024 సాధారణ ఎన్నికల నిర్వహణకు, సంసిద్ధతలకు సంబంధించిన అంశాల ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు అవగాహన పెంచుకోవాలని ఆర్‌డిఒ జె.సీతారామారావు అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో వివిధ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం తుది ప్రచురణ, తొలగింపులు, చేర్పులు, సవరణలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. 2024 సాధారణ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధత అంశాలను ఆయన వివరించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు గవరసాన సూరిబాబు, అల్లు ప్రసాద్, కరణం ప్రసాదరావు, దారపురెడ్డి క్రాంతికుమార్, మున్సిపల్ కమిషనర్ కెవి పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జిగారి కోర్టులో
ఐ.ఏ. నెం. 3281/2023 ఇన్ ఏ.యస్. నెం. /2023

బిట్వీన్:
చెరుకుపల్లి పార్వతి అలియాస్ శివ పార్వతి ...పిటీషనర్/అప్పిలెంట్
మరియు
పోతినేని పాములు & ఇతరులు ...రెస్పాండెంట్స్

టు:
ఆర్-6: గరికపాటి వెంకటేశ్వరరావు, S/o.శివరామకృష్ణ,నివాసం: బొమ్మూరు గ్రామము, రాజమహేంద్రవరం(మం),తూర్పు గోదావరి జిల్లా.

పైనంబరులో పిటీషనర్ 46 రోజుల ఆలస్యంతో అప్పీలు దాఖలు చేసినారు. సదరు పిటీషన్లో శ్రీ కోర్టువారు 6వ రెస్పాండెంట్ అయిన మీకు అనేకసార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీకు ఈపత్రికా ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డర్‌వేసియున్నారు. మీ యొక్క హాజరు నిమిత్తం సదరు కేసు ది.03-05-2024న వాయిదా వేసియున్నారు. కావున పై తెల్పిన వాయిదా రోజున మీరు స్వయముగా గానీ, మీ వకీలు ద్వారా గానీ పైన తెల్పిన కోర్టువారి యెదుట **ది.03-05-2024**న **ఉ॥గం॥10.30 ని.**లకు హాజరై మీ యొక్క అభ్యంతరములను, ఆక్షేపణలను తెలియపరచుకో వలసినదిగా కోరడమైనది. అటుల కానియెడల ఎవరికి ఎట్టి ఆక్షేపణలు, అభ్యంతరములు లేనట్లుగా పరిగణించి పైతెల్పిన పిటీషన్ను శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయటమైనది.

వాయిదా తేదీ: **03-05-2024.**

డి. నాగబాబు,
పిటీషనర్/అప్పిలెంట్ తరపు అడ్వకేటు, గుంటూరు. సెల్: 9440759153

గ్రామపంచాయతీ కార్యాలయము, ములగపూడి

టెండరు ప్రకటన

రి.క. నెం.1/2024 తేది.02-4-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని ములగపూడి గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుధ్ధ్యపు సేవలు కొరకు నలుగురు (4)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 03-4-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **తమరాల సత్యనారాయణ**
సర్పంచ్, ములగపూడి గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

సం/- **ఎస్.విమలకుమారి**
పంచాయతి కార్యదర్శి, ములగపూడి గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, బలరామపురం

టెండరు ప్రకటన

రి.క. నెం.1/2024 తేది.02-4-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని బలరామపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుధ్ధ్యపు సేవలు కొరకు నలుగురు (4)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 03-4-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **పైల సీత**
సర్పంచ్, బలరామపురం గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

సం/- **మల్లేశ్వరరావు**
పంచాయతి కార్యదర్శి, బలరామపురం గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, శృంగవరం

టెండరు ప్రకటన

రి.క. నెం.1/2024 తేది.02-4-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని శృంగవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుధ్ధ్యపు సేవలు కొరకు నలుగురు (4)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 03-4-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **పులుగు ఏసుబాబు**
సర్పంచ్, శృంగవరం గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

సం/- **మల్లేశ్వరరావు**
పంచాయతి కార్యదర్శి, శృంగవరం గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, గుమ్మరేగుల

టెండరు ప్రకటన

రి.క. నెం.1/2024 తేది.02-4-2024

కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం పరిధిలోని గుమ్మరేగుల గ్రామపంచాయతీ కార్యాలయంలో 2024-25 సం॥ (అనగా ఒక సం॥ కాలం వరకు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు) పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణకు అవసరమైన ఈ క్రింది సేవలు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై అందించుటకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని మరియు వస్తువు వివరం	టెండరు ధరావత్తు రూ.లలో
1	పారిశుధ్ధ్యపు సేవలు కొరకు నలుగురు (4)	100-00
2	వీధి దీపముల విడిభాగములు సరఫరా కొరకు	200-00
3	పారిశుద్ధ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్ సప్లయి చేయుటకు)	200-00
4	స్టేషనరీ బుక్స్, ఫారాలు సరఫరా, ప్లమింగ్ సామాన్లు సరఫరా	200-00
5	బోర్‌వెల్ ఆపరేటర్-1	200-00
6	వీధి దీపములు రిపేరు చేయుటకు-1	200-00

పై సేవలందించుటకు ఆసక్తి గలవారు డిపాజిట్ రూ. 100 చెల్లించి తమకు కావాల్సిన నెలవారి వేతనం కోట్ చేసి టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయలో ది. 03-4-2024 తేదీన ఉదయం 11 గంటల లోపు దాఖలు చేయవలెను. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరవబడును. తక్కువ రేటు కోడ్ చేసిన టెండర్లను గ్రామపంచాయతీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును. గ్రామపంచాయతీ వారి నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను. మరియు గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రతి నెల వేతనములు చెల్లించబడును. పని షరతులు గ్రామపంచాయతీలో అడిగి తెలుసుకొనవలెను. టెండరు ప్రకటనలలో తెలిపిన సేవల సంఖ్య గాని, నియమ నిబంధనలు గాని, మార్పు చేయుటకు గ్రామపంచాయతీకి పూర్తి అధికారం కలదు.

సం/- **రావర్ల రామకృష్ణ**
సర్పంచ్, గుమ్మరేగుల గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

సం/- **జి.సుధాకర్**
పంచాయతి కార్యదర్శి, గుమ్మరేగుల గ్రామపంచాయతి
రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా

అధికారికంగా జగ్జీవన్‌రామ్ జయంతి

కాకినాడ: మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు కలెక్టర్ జె.నివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 5న ఉదయం 9.30 గంటలకు కాకినాడ ఇంద్రపాలెం లయన్స్ లేడీస్ రిక్రియేషన్ క్లబ్ వద్ద గల జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నోటీసు

మహారాజశ్రీ పిఠాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P. 22/2023 in O.S. 127/2021

Between:
మత్సా రమామణి ...డిక్రీహోల్డర్
మరియు
రెడ్డిపల్లి వీర్రాజు ...జడ్జిమెంట్‌డెటార్

టు : జడ్జిమెంట్‌డెటార్
రెడ్డిపల్లి వీర్రాజు, S/o. (లేటు) రాధాకృష్ణ, హిందూ, వయస్సు 36 సం॥లు, వ్యాపారం, డో.నెం. 2-162, హైస్కూల్ రోడ్, ఎండపల్లి గ్రామం, యు. కొత్తపల్లి మండలం, పిఠాపురం జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు పరిధి

DHrకు మీ నుండి రావలసిన డిక్రీ పరిహారం నిమిత్తం దాఖలు చేసుకున్న పై నెంబరు గల E.P.లో మీకు శ్రీ కోర్టువారు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయునందున శ్రీ కోర్టువారి ఆదేశం ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు గల E.P. **ది. 30-04-2024న** వాయిదా అయి ఉన్నది. కావున **ఆరోజు ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై పిటీషన్ మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

॥ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయబడిన నోటీసు॥

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. ది.01-4-2024
డో.నెం. 4-2-133, కుచివారి వీధి, పిఠాపురం. సెల్: 9848006149

నోటీసు

మహారాజశ్రీ పిఠాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P. 21/2023 in O.S. 151/2021

Between:
మత్సా అచ్యుతం ...డిక్రీహోల్డర్
మరియు
రెడ్డిపల్లి వీర్రాజు ...జడ్జిమెంట్‌డెటార్

టు : జడ్జిమెంట్‌డెటార్
రెడ్డిపల్లి వీర్రాజు, S/o. (లేటు) రాధాకృష్ణ, హిందూ, వయస్సు 36 సం॥లు, వ్యాపారం, డో.నెం. 2-162, హైస్కూల్ రోడ్, ఎండపల్లి గ్రామం, యు. కొత్తపల్లి మండలం, పిఠాపురం జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు పరిధి

DHrకు మీ నుండి రావలసిన డిక్రీ పరిహారం నిమిత్తం దాఖలు చేసుకున్న పై నెంబరు గల E.P.లో మీకు శ్రీ కోర్టువారు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయునందున శ్రీ కోర్టువారి ఆదేశం ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు గల E.P. **ది. 30-04-2024న** వాయిదా అయి ఉన్నది. కావున **ఆరోజు ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై పిటీషన్ మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

॥ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయబడిన నోటీసు॥

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. ది.01-4-2024
డో.నెం. 4-2-133, కుచివారి వీధి, పిఠాపురం. సెల్: 9848006149

నోటీసు

మహారాజశ్రీ పిఠాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. No. 50/2023

Between:
నధ్యాల సూర్య కుమారి ...Plaintiff / వాది
మరియు
కానూరి శంకరరావు...Defendant / ప్రతివాది

టు : ప్రతివాది / డిఫెండెంట్ :
కానూరి శంకరరావు, S/o. అప్పారావు, C/o. వందన నరశింహమూర్తి, డో.నెం. 1-19-69, అంబేద్కర్ నగర్, వెంకట సూర్య సినిమా హాల్ దగ్గర, ప్రైవేట్ ఉద్యోగి, ఏలేశ్వరం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు పరిధి.

పై దావా వాది గారికి మీ వద్ద నుండి రావలసిన బాకీ నిమిత్తం దాఖలు చేసుకున్న దావాలో మీకు శ్రీ కోర్టువారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయునందున శ్రీ కోర్టువారి ఆదేశం ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు గల దావా **ది. 30-04-2024న** వాయిదా అయి ఉన్నది. కావున **ఆరోజు ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి పై దావాలో మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై దావా మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

॥ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయబడిన నోటీసు॥

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. ది.01-4-2024
డో.నెం. 4-2-133, కుచివారి వీధి, పిఠాపురం. సెల్: 9848006149

మహారాజశ్రీ 3వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.P. No. 760/2021

Between:
Gurram Sai Chandra Sree, D/o. Gurram Rama Krishna, Hindu, aged 15 years, Student, D/o. Alapati Gopi Rajani, resident of Door No. 2-121, Rapaka, Hamlet Village of Raghudevapuram, Seetanagaram Mandal, East Godavari District.
(The plaintiff being minor represented by her mother & natural guardian Alapati Gopi Rajani)
...Plaintiff

AND

Gurram Rama Krishna and Others
...Defendants

D-1: Gurram Rama Krishna, Son of Satyanarayana, Hindu, aged 50 years, Property, resident of Rapaka, Hamlet Village of Raghudevapuram, Seethanagaram Mandal, E.G.Dist.,
...1st Defendant

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 29-4-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 03-4-2024
పి.నందకిషోర్
అడ్వకేట్, రాజమండ్రి